కథ

**“ఆ కారు మోడల్ పాతబడిపోయింది. కొత్తది కొనాల్సిందే ఏం? ఆపాటి ఎఫర్ట్ చెయ్యలేమా? ఇప్పుడు కాకపోతే యింకెప్పుడు తీరతాయి సరదాలు?” హిమజ గొంతు.**

**కండిషన్లో వున్న కారు తీసేసి కొత్తది కొనటం దేనికని రామ్మోహన్ ఆమెకి నచ్చజెప్పాలని ప్రయత్నించి అది యిద్దరిమధ్య వాగ్వివాదానికి దారితియ్యటంతో హాల్లోకి వచ్చేసాడు.**

# చీకట్లో పూసిన పూలు

హాల్లోనే ఒక కార్నర్లో ఫిక్స్‌చేసి వున్న గ్లాస్ ఛాంబర్లో కంప్యూటర్లో గేమ్స్ ఆడుతున్నాడు చిన్న కొడుకు. మరో కార్నర్లో టీవీ చూస్తున్నాడు పెద్ద కొడుకు. నాలుగు బెడ్రూమ్స్, గెస్ట్‌రూమ్, హాలు, గార్డెన్తో యిల్లు. మార్బుల్ ఫ్లోరింగ్. ఇంట్లో లేనిదంటూ లేదు. నలభై ఎనిమిది వేల జీతం రామ్మోహన్‌కి. కంపెనీ వాళ్ళిచ్చిన కారొకటి, తను స్వంతంగా కొనుక్కున్నదొకటి.

నిరుపయోగంగా ఖర్చుపెట్టడం ఎక్కువైంది యింట్లో. హిమజ రెండు మూడేసి వేలు పెట్టి చీరలు కొని రఫ్‌గా వాడేస్తుంది. సామాన్లవీ కూడా అంతే. కొత్తవెరైటీ రాగానే పాతవి పక్కని పారేసి, అవి కొంటుంది.

ఎంత డబ్బుంటే మాత్రం దాన్నలా ఖర్చుచేసి తగలెయ్యాలా అనేది అతని కెంతమాత్రం అర్థమవదు. అతనికి తన చిన్నతనం గుర్తొచ్చింది.

తండ్రి స్కూలు టీచరు. జీతం వందల్లో వుండేది. అక్క, తను, తమ్ముడు. చాలా కష్టపడి ఆయన ముగ్గుర్నీ చదివించాడు. ఎప్పుడూ ఏవో సర్దుబాట్లు, టీవీ, కంప్యూటర్‌లాంటివేమీ తెలీదు. చిన్న ట్రాన్సిస్టరుండేది. అదే ఆల్‌టైమ్ ఎంటర్‌టైనర్.

స్కాలర్‌షిప్ మీద చదువుకుని పైకొచ్చాడు తను. ఇంజనీరింగ్ కాలేజీలో సీటొచ్చింది. తండ్రి ఖర్చుకి భయపడ్తే తల్లి ఆవిడకి పసుపుకుంకాల కింద యిచ్చిన పొలంలో సగం అమ్మమంది.

చదువు..అదవ్వగానే వుద్యోగం. ఈమధ్యలో ఒక ప్రభంజనంలాంటి మార్పొచ్చింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డెవలపైంది. దాంతో జస్ట్...సరదాకి తనందులో ఒక కోర్సు చేసాడు. అంతే..ఆ ప్రభంజనం ఇండియాని చుట్టెయ్యడానికి కాస్తెక్కువే వ్యవధి పట్టినా అది తన జీవితాన్ని కూడా చుట్టేసి కొత్తరూపు దిద్దింది.

డబ్బు..డబ్బు..డబ్బు.

అదిచ్చే సుఖాలు ఎన్నున్నా యింకా ఏదో కావాలనే కోరిక. అవసరాలన్నీ తీరాక, అది తన విలువని కోల్పోవటం ప్రారంభించి, తనలో ఒక అసంతృప్తి జ్వాలని వెలిగించింది.

“నాన్నా! కొత్త కారు కొంటున్నావా?” ఆటాపి వచ్చి వళ్ళో కూర్చుంటూ అడిగాడు అజయ్.

“దేనికిరా యిప్పుడు?” చిరాగ్గా అన్నాడు రామ్మోహన్.

“అమ్మ కొనమందిగా? కొనవా మరి?” అదేదో కేడ్‌బరీ చాక్లెట్లా అడుగుతుంటే మరీ చిరాకేసింది. వీళ్ళకి డబ్బంటే ఏమిటో తెలుసా అసలు?

“మీ నాన్న కొత్తగా పొదుపు సిద్ధాంతాలు నేర్చుకుంటున్నారు. ఏ స్కూల్లో నేర్చుకుంటున్నారో అడుగు” లోపల్నుంచీ హిమజ విసురు.

“ఇది పొదుపు కాదు” రామ్మోహన్ నచ్చజెప్పబోయాడు. ఐటీ వేలల్లో జీతాలిస్తోందిగానీ ఆ జీతాలతో కొనుక్కు తినాల్సిన తిండిలో ఆవగింజంత కూడా సృష్టించదు. అక్కడెక్కడో మధ్యప్రదేశ్‌లో వానలు పడితే కోస్తాఆంధ్రలో గోదావరికి వరదలొచ్చినట్టు ఎక్కువ జీతాలవాళ్ళు చేసే దుబారా దేశంలో మిగిలివున్న జనాభా జీవితాల్తో ఆడుకుంటుందని ఎలా చెప్పడం?

“పొదుపు కాకపోతే మరేంటట? మనకిప్పుడేమంత అవసరాలున్నాయి. పిల్లల్ని కూడా స్కూల్లో వేసేసాం. ఇంకేం కావాలి? డబ్బులేనప్పుడు ఎలాగా సర్దుకున్నాం. ఇప్పుడూనా?” హిమజ గొంతు పదునుగా వుంది.

రామ్మోహన్‌కి నవ్వొచ్చింది. దాదాపు ఏడెనిమిది వేల జీతం వచ్చినప్పటిరోజుల్ని ఆమె డబ్బులేని రోజులనటం విని. “హిమా! అన్నెసరీగా డబ్బు ఖర్చుచెయ్యటం దేనికి?” మెత్తగానే అడిగాడు.

“అన్నెసరీయా? నేనింతగా అడిగాక కూడా మీకు అన్నెసరీయే అనిపిస్తోందా? నాకా మోడల్ ఎంత నచ్చిందో తెలుసా?” ఆమె గొంతు రుద్ధమైంది.

ఏదైనా చీర నచ్చితే నచ్చిందని చెప్పటానికి తల్లి ఎంతో సంకోచించేది. తండ్రి కొనడనో, కొనలేడనో కాదు. మనసుని అదుపులో వుంచుకోవటం.

“మనం బైటికెళ్ళాలనుకున్నాం డాడీ! ఈవేళ గురువారం, బేల్‌పూరీ తినాలి” విజయ్ టీవీ ముందునించీ లేచి వచ్చి అన్నాడు.

రామ్మోహన్‌కి యింట్లోంచీ బైటపడటమే మంచిదనిపించింది. భార్యతో వాదించాలని లేదు. కారు మార్చటం పెద్ద ప్రాబ్లం కాదు. కారు మంచి కండిషన్లో వుంది. సెకండ్‌హేండు మార్కెట్లో మంచి రేటుకే పోతుంది. అటుపైన కొత్తది కొనటానికి లోనివ్వడానికి బేంకులున్నాయి. అవసరం లేనిదే ఎందుకని.

“పదండి వెళ్దాం” అని లేచాడు.

పిల్లలు హుషారుగా లేచారు. హిమజ విసురుగా బెడ్రూమ్‌లోకెళ్ళి దఢేల్మని తలుపేసుకుంది.

“అమ్మకి కోపం వచ్చింది” అన్నాడు విజయ్.

రామ్మోహన్ మాట్లాడలేదు.

పిల్లలిద్దరూ అతనికంటే ముందే కార్లో ఎక్కికూర్చున్నారు. అతను డ్రైవింగ్ సీట్లో కూర్చుని స్టార్ట్ చెయ్యగానే అజయ్ స్టీరియో ఆన్ చేసాడు. మడొన్నా పాప్ ఆల్బం. హిమజ సెలక్షన్.

“నాన్నా నీకు బ్రదర్స్ సిస్టర్స్ వున్నారా? వున్నారటగా? బామ్మ చెప్పింది” విజయ్ స్టీరియో ఆఫ్ చేసి అడిగాడు. టాపిక్ తనకీ యిష్టమైనదే. గాబట్టి అజయ్ ఏమీ అనలేదు.

పెద్దకొడుకుని చూస్తుంటే రామ్మోహన్‌కి అంతరంగానెక్కడో తడుతున్నట్టనిపిస్తుంది. ఆ పదేళ్ళ కుర్రాడిలో ఆర్తి. దేనికోసమో వెతుకులాట. నువ్విచ్చే అన్నిటినీ మించినదింకేదో వుంది దాన్ని నాకు అందనివ్వటం లేదనే అస్పష్టమైన సూచన. హ్యూమన్ రిలేషన్స్ పట్ల ఆసక్తి. యివన్నీ ఎప్పుడో ఒక్కక్షణంపాటు కదలాడుతుంటాయి. ఆ తర్వాత అతను పాలబుగ్గల పసివాడే. ఆ కదలిక లున్న క్షణాలు మాత్రం రామ్మోహన్‌కి దొరికిపోతాయి.

“చెప్పునాన్నా!” విజయ్ రెట్టించాడు.

“బామ్మేం చెప్పింది?” రామ్మోహన్ అడిగాడు.

“నీకొక అక్క, తమ్ముడు వున్నారటగా?”

''ఔను''

''మరి వాళ్ళెప్పుడూ మనింటికెందుకురారు?'' విజయ్ అడిగాడు.

''వాళ్ళకెలాంటి కారుంది? డాబర్‌మేన్ వుందా? మనిల్లంత పెద్దిల్లుందా? స్విమ్మింగ్‌పూల్ వుందా?'' అజయ్ ప్రశ్నల పరంపర.

రామ్మోహన్‌కి ఏం జవాబివ్వాలో తెలీలేదు. తల్లి వాళ్ళని గురించి వీళ్ళకేం చెప్పిందో.

బావ క్లర్కు. తమ్ముడు టీచరు. ఇటు మరదలు, అటు అక్క కూడా గృహిణులే. తండ్రి తమ ముగ్గురి చదువుల విషయంలో సమానమైన కృషే చేసినా వాళ్ళిద్దరికీ అంతగా చదువు రాలేదు. దాంతో స్థాయిలు మారిపోయాయి.

వాళ్ళు తనింటికి రారు. తనూ ఎప్పుడో తప్పించి వెళ్ళడు. తల్లే వారధి.

ఆటో ఎక్కడం లగ్జరీ అనుకునే అక్క. అడుగు కదపాలంటే కారు తీసే హిమజ.

తెల్లారిన దగ్గిర్నుంచీ అన్ని పనులూ తనే చేసుకుని నాజూకుతేలిన మరదలు. నాజూకుదనం కోసం జిమ్‌కెళ్ళే హిమజ.

ఉత్తర దక్షిణ ధృవాలు. తనతో అక్కడికి హిమజ రాలేదు. ఆమె కూడా అక్కడ యిమడలేదు. విజాతిధృవాలు ఆకర్షించుకుంటాయని సైన్సు చెప్తుంది. వికర్షించుకుంటాయని బ్రతుకు చెప్తుంది.

''ఏంటి నాన్నా, మాట్లాడవు?'' విజయ్ రెట్టించాడు.

''మనం మాత్రం వెళ్ళామేమిటి?'' అజయ్ ఎదురు ప్రశ్నించాడు.


ఇంతలో ఫాస్ట్‌ఫుడ్ కార్నరొచ్చింది. పిల్లలింక బంధువుల విషయం వదిలేసారు. ముగ్గురూ బేల్ పురీ తిని యివతలికొచ్చి నిలబడ్డారు.

సాయంత్రం వేళ..చౌరస్తాలో చాలా రద్దీగా వుంది. హడావిడిగా తిరుగుతున్న జనాన్ని విస్మయంగా చూసాడు రామ్మోహన్. అతనికంత తీరికెప్పుడూ వుండదు. హిమజ రాకపోవటంతో ఈ తీరిక. ఆమెతో వస్తే షాపింగ్‌తో బిజీగా వుంటుంది, వుంచుతుంది.

రోజూ పేపర్లలో చదివే వార్తలు మనసులో కదిలాయి. ఆకలి చావులూ, ఆత్మహత్యలూ, అమ్మాయిల్నమ్ముకోవటాలూ, అసంబద్ధత, అర్థమయ్యీ కానట్టు.

కారు హారన్ మోగితే వులిక్కిపడ్డారు. ''పద నాన్నా! వెళ్ళిపోదాం'' అన్నారు పిల్లలు. తల్లివుంటే ఎంతో బిజీగా వుండేవారు. ఆమె తమలో లేకపోవటంలోని తేడాని సెన్స్ చేస్తున్నారు.

తిరిగి ఇల్లు చేరుకునేసరికి హిమజ చెల్లెల్తో ఫోన్లో మాట్లాడుతోంది. అదే ఇష్యూ-కారు. పిల్లలు నిద్రపోయాక దాడి మొదలౌతుందనుకున్నాడు.



కానీ ఆమె వాళ్ళతో కలిసి బెడ్రూంలోకెళ్ళి తలుపేసుకుంది.

రామ్మోహన్ చాలాసేపటిదాకా టీవీ చూసాడు. ఒక్కడూ కూర్చుని విసుగేసి కారిడార్లో నిల్చున్నాడు. కారిడార్ మరో చివర్న తల్లి గదిలో లైటు వెలుగుతోందింకా.

ఇంత రాత్రి దాకా అమ్మేం చేస్తోంది? అనుకుంటూ ఆవిడ దగ్గరకి వెళ్ళాడు. ఏదో పుస్తకం చదువుతోంది. భర్త చనిపోయి మూడేళ్ళైంది. అప్పట్నుంచీ మానసికంగా చాలా వంటరిదైపోయింది. పెద్దకొడుకు బాధపడ్తాడనో తనెళ్తే చిన్నకొడుక్కి భారవౌతాననో ఆలోచించుకుని ఇక్కడుంటోందిగానీ ఆవిడ మనసంతా చిన్న కొడుకు మీదా, కూతురిమీదే వుంటుంది.

కొడుకుని చూసి పుస్తకం మూసి పక్కని పెట్టింది. ''సందర్భం చూసి నేనే నీతో మాట్లాడాలనుకుంటున్నాను'' అంది కొంచెం సంకోచిస్తూ.

''చెప్పమ్మా!'' అన్నాడు రామ్మోహన్ ఆవిడ పక్కని కూర్చుంటూ.

''మధ్యాహ్నం అక్క ఫోన్ చేసింది''

''ఏమిటట విశేషాలు?''

''శీనుకి ఎమ్‌సెట్‌లో ఏడువేలమీద రేంకొచ్చిందట. పేమెంటు కోటాలో సీటొస్తుందనుకుంటున్నారు. నాన్ పేమెంటైతేనే చదివిస్తానని బావన్నాడట.''

''పిల్లల చదువు విషయంలో అలా

**యస్.శ్రీదేవి**

అనుకుంటే ఎలా కుదుర్తుంది?''

''కానీ డబ్బు కావద్దూ?'' కొద్దిసేపటి మౌనం తర్వాత అంది.

''మన కుటుంబంలో నువ్వొక్కడివీ వూహించనంత ఎత్తుకి ఎదిగావు. సంపాదించినది ఒక రకంగా చెప్పాలంటే తగలేస్తున్నారు. ఇలా అంటున్నానని మరోలా అనుకోకు. ఇంట్లో వుండేదానికి ఎందుకన్ని చీరలు? ఎందుకన్ని నగలు? పిల్లల బొమ్మలమీదా నగలమీదా ఎందుకంత ఖర్చు? అవసరాలకి మించిపోయి వస్తోందనే కదా?''

తల్లి ఎత్తి చూపుతోందని కోపం తెచ్చుకోవాలిగానీ ఆవిడ చెప్పినదాంట్లో ఎంత మాత్రం తప్పు కనిపించలేదతనికి. ఆవిడ చెప్తున్నవి తన మనసులోని భావాలే.

''మా రోజుల్లో మనుషులమధ్యని యింతగా తారతమ్యాలుండేవి కాదు. బీదాగొప్ప అప్పుడూ వుండేవారు, యిప్పుడూ వున్నారు. వాళ్ళకి మధ్యని మధ్యతరగతి వుండేది. అందులో మళ్ళీ మూడు స్థాయిలు. ఏ ఒకరిద్దరు దొరలో జమిందార్లో తప్పించి అంతా యించుమించు ఒకేలా బతికేవారు. స్థాయీభేదం పెద్దగా కనిపించేది కాదు'' ఆవిడ గొంతు వణికింది. ఆవిడ గుండెల్లో ఇంత ఆవేదన వుందని రామ్మోహన్ ఎప్పుడూ అనుకోలేదు.

ఆవిడే మళ్ళీ అంది.

''సమాజంలో పెద్ద చీలిక వచ్చింది. ఆ చీలిక నా పిల్లల్లోనే రావటాన్ని నేను ప్రత్యక్షంగా చూస్తున్నాను''

ఆవిడన్నది కర్టక్టే. సమాజం రెండుగా చీలిపోతోంది. కష్టపడేవాళ్ళు, మేధాసంపన్నులు. కష్టపడేవాళ్ళు కష్టజీవులుగానే మిగిలిపోతూ క్రమంగా పావర్టీలైన్లోకి జారిపోతున్నారు. మేధస్సుకి మాత్రం పెద్దపీట వేస్తోందీ సమాజం. అది గలవాళ్ళు వున్నతస్థాయిని చేరుకుంటున్నారు. విషాదం ఏమిటంటే ఈ రెండు వర్గాలవాళ్ళూ సమాజానికి కావాలి. విండోస్‌లో ఆన్‌లైన్ షాపింగ్ చేసేవాడికి డోర్ డెలివరీ చెయ్యటానికి సేల్స్ పర్సన్ ఎంతైనా అవసరం. క్రియేట్ చేసినవాడు తన శాయశక్తులూ వుపయోగించి కష్టపడుతుంటే ఎవరో సృష్టించిన దాన్ని మార్కెట్ చేసి తన తెలివితేటల్తో ఎక్కువ లాభాన్ని చేసుకుంటున్న వర్గం ఒకటి తయారైంది.



మేన్ పవర్ విలువ అట్టడుగుస్థాయికి పడిపోతే ఐక్యూ షేర్‌వేల్యూ హైస్థాయికి చేరుకుంటోంది. అది తన విషయంలోనే జరిగింది. తనతో బియ్యే చేసి, జాబ్స్‌లో చేరినవాళ్ళు యిప్పటికింకా పది పన్నెండు వేలకి మించి డ్రా చెయ్యటం లేదు. తమ్ముడుగానీ బావగానీ అలాగే వుండిపోయారు.

''అక్క నిన్నడగడానికి భయపడ్తోంది. వెయ్యో రెండువేలో కాదుకదా, సర్దమనటానికి?'' అని ఆగిందావిడ. ''వాడికి ఫీజులు కట్టి చదివించడం నీకంత భారం కాదనుకుంటాను. చదువయ్యి వుద్యోగం వచ్చాక తిరిగివ్వటం వాడికీ అంత భారమవదు. హిమతో కలిసి ఆలోచించి, దానికిష్టమైతే చెప్పు'' అంది.

రామ్మోహన్ వుక్కిరిబిక్కిరయ్యాడు. తన వాళ్ళకి సాయం చెయ్యాలనే ఎప్పుడూ అనిపించలేదు. ఎవరి బ్రతుకులు వాళ్ళవనుకున్నాడు. ఇంతలోనే అతని తల్లి మళ్ళీ అంది.

''డబ్బెక్కువగా వస్తున్నప్పుడు ఒక ప్రయోజనానికి వుపయోగిస్తే మంచిదిగా? నువ్వు వాడిని ప్రయోజకుడిని చేస్తే వాడు యింకొకడిని చేస్తాడు. నీకు గుర్తుందా?

చిన్నప్పుడు దీపావళికి ప్రమిదలు పెట్టేవాళ్ళు. ఒక ప్రమిద వెలిగించి దాంతో యింకొకటి..అలా వెలిగించుకుంటూ వెళ్ళేవాళ్ళం''

ఒక్కసారి వులిక్కిపడ్డాడు రామ్మోహన్. ఎన్నో రోజుల్నించీ మనసుని పట్టివేధిస్తున్న యిన్‌కన్సిస్టెన్సీలాంటిదేదో చెదిరిపోయి మబ్బులు విడిచిన ఆకాశంలా తేజోవంతమైంది.

''హిమ కాదనదమ్మా!'' అన్నాడు.

''ఐనా చెప్పి చెయ్యటం నీ బాధ్యత''

తలూపి వచ్చేసాడు.

చాలా రోజుల తర్వాత తను ప్రయాణించడానికో గమ్యం దొరికింది. డబ్బుని ఏదో ఒకలా కాకుండా ఒక ప్రయోజనానికి ఖర్చుపెట్టబోతున్నాడు. పర్పస్‌ఫుల్‌గా ఖర్చుపెట్టడంలోని ఆనందాన్ని పొందబోతున్నాడు.

మనిషి జీవితం తాత్కాలిక గమ్యాలతో కూడుకున్న సుదీర్ఘ ప్రయాణం. ఎప్పటికప్పుడు గమ్యాన్ని చేరుకుంటూనే వున్నా మళ్ళీ కొత్త కొత్త అన్వేషణలు చేస్తూ కొత్త కొత్త గమ్యాలని ఏర్పరచుకోవాలి. లేకపోతే లైఫ్ స్టైల్‌గా వుంటుంది. పోతే ఆ ప్రయాణంలో కొన్ని ఆంటకాలు తప్పవు. అతనింకా లోతుగా ఆలోచించదలుచుకోలేదు. బ్లాంక్ చెక్ మీద సంతకం చేసి, హిమజ లేవగానే కనిపించేలా పెట్టి వచ్చాడు.

హిమజ కోరిక తీర్చితే యింక తన

## రవీనా ఆశలు

**బుల్లితెర ప్రభావానికి లోనై అక్కడ కూడా నటుడిగా సెటిలైపోయిన నటుడు శశిరంజన్ డైరెక్టర్‌గా అవతారం ఎత్తాడు. ఆయన ఇప్పుడు ఓ చిత్రానికి దర్శకత్వం వహిస్తూ అందర్నీ ఒక్కసారిగా ఆశ్చర్యంలో ముంచెత్తాడు. జావెద్ అక్తర్, అల్కా యాగ్నిక్‌లు ప్రధాన నేపధ్యగాయకులుగా అనుమాలిక్ సంగీతాన్ని సమకూరుస్తున్నారీ చిత్రానికి. జాకీష్రాఫ్, రవీనా టాండన్‌లు తారాగణంగా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం తనకెంతో మంచి పేరు తేగలదని రవీనా అంటోంది. రవీనాతో పాటు రంజన్ కూడా ఇలాగే ఆశపడుతున్నాడు. వీరి ఆశలు నెరవేరతాయో లేదో చూద్దాం.**

***1992న తీసిన సియాసత్ సినిమా తర్వాత రంజన్‌కి ఇది రెండో చిత్రం.***

జోలికి రాదు. తనేం చేసినా పట్టించుకోదు. సరిగ్గా అక్కడే ఎడ్వాంటేజి తీసుకోవాలనుకున్నాడు రామ్మోహన్.

అక్కకి ఫోన్ చేసాడు. ఆమె మాట్లాడి భర్తకిచ్చింది. ''శీనేం చేస్తున్నాడు బావా?''

''పేమెంట్లైతే చదివించనన్నానని అలిగి పడుకున్నాడు'' దాపరికం లేకుండా చెప్పాడు.

''అమ్మ నాకంతా చెప్పింది. కాంపిటీషన్ టఫ్‌గా వున్న ఈరోజుల్లో ఏ చిన్న అవకాశమూ వదులుకోకూడదు. ఫీజులు నేను కడతాను. మీరింకేం ఆలోచించకండి''

ఆయన స్టన్నయ్యాడు.

''నేను నిన్ను తప్పుగా అంచనా వేసుకున్నాను'' కొద్దిసేపటి మౌనం తర్వాత అక్షరం అక్షరం పేర్చుకుంటూ అన్నాడు. ఆయన గొంతులో అదోలాంటి భావం. అదేమిటో గ్రహించగలిగాడు రామ్మోహన్.

ఒకే మధ్యతరగతి స్థాయిలో జీవితాలని మొదలుపెట్టిన యిద్దరు వ్యక్తుల్లో ఒకరు చేతికొచ్చిన అవకాశాలని కూడా అందుకోలేని స్థితిలో వుంటే మరొకరు అందుకోవటం పట్ల నిరసన. దానికి రామ్మోహనేం బాధపడలేదు. ఎవరో వచ్చి మనకి అవకాశాలని అందిస్తారని ఎదురుచూడటం అది కుదరకపోతే వున్నదాంతోటే సర్దుకు బతకటం నరనరానా జీర్ణించుకుపోయాయి మనుషులకి.

బావ...

క్లర్క్‌గా చేరి అంతటితో సరిపెట్టేసుకున్నాడు. ఆర్నెల్లకోసారి పెంచే డీయ్యే గురించీ, ఏడాదికోసారి యిచ్చే బోనస్ గురించీ ఎదురుచూస్తూ సర్వీసంతా గడిపాడు. తను హెల్ప్ చెయ్యకపోతే శీనుని ఆయనకి రెప్లికాగా తయారుచేస్తాడు. శీను భవిష్యత్తు బాగుచేసే మంత్రదండం తన దగ్గరుంది. లేకపోతే?

''ఇలా అడుగుతున్నానని మరోలా అనుకోకు బావా! మీకూ ప్రమోషన్సవీ వుంటాయి కదా, ఏ టెస్టులూ రాయకుండా వుండిపోయావెందుకని?''

ఆయన చిన్నగా నవ్వి ''అనుకోవడానికేం లేదు. అర్నెల్లు గడిచాకైతే పూర్తిగా జవాబు చెప్పగలుగుతాను'' అన్నాడు.

రామ్మోహన్ తర్కించలేదు. ఏదో ఒకటి చెప్పేసి వూరుకోకుండా ఎప్పుడో చెప్తానని ఎందుకన్నాడో అప్పటికప్పుడు అర్థంకాకపోయినా త్వరలోనే తెలిసింది. ఈలోపు అనేక మార్పులు.

★ ★ ★


హిమజ కొత్తకారు కొని ఫ్రెండ్సందరికీ పార్టీ యిచ్చింది. ఆ పార్టీలో రామ్మోహన్ తనతో డిటాచ్డ్‌గా వుండడాన్ని గుర్తించింది. పంతం నెగ్గించుకున్నందుకు కోపం వచ్చేందేమోననుకుందిగానీ అది విముఖత అని అర్థమై చిన్న జెర్క్.

అప్పుడు చెప్పాడు రామ్మోహన్ తను శీనుకి ఫీజులు కట్టి చదివిస్తున్న సంగతి. ఆమె బ్రేకైంది. ఆలోచనలో పడింది. ఈమధ్య తను డబ్బు విపరీతంగా ఖర్చుపెడ్తోంది. ఏవేవో కొంటోంది. ఖర్చుపెట్టడంలోనూ, కోరినదల్లా కొనుక్కోవడంలోనూ గల థ్రిల్‌ని పొందుతోంది. కానీ అతనితో దాన్ని షేర్ చేసుకోలేకపోతోంది. అంటే...? తామిద్దరి దృక్పథాలూ వేరయ్యాయా? ఇంకా లోతుగా ఆలోచించడానికి భయం వేసింది. తను చేస్తున్న ఖర్చుల గురించి తనకే ఓ అవగాహన లేదు. పగలూ రాత్రీ కష్టపడి అతను సంపాదిస్తుంటే తను పోటీగా ఖర్చుపెడ్తోంది. గిల్టీగా అనిపించింది.

★ ★ ★

## ప్రియాంకా సిన్సియారిటీ

**అందాల సుందరులు ఐశ్వర్యారాయ్, ప్రియాంకాచోప్రా, లారాదత్తాలు పరిశ్రమకొచ్చిన అచిరకాలంలోనే మంచి గ్లామర్ తారలుగా పేరు తెచ్చుకున్నారు. ఈమధ్యకాలంలో ఎక్స్‌పోజింగ్‌లు ఎక్కువై పోయినా వీరు మాత్రం కొంత నిబద్ధత, క్రమశిక్షణతో వాటికి దూరంగా ఉంటున్నారు. ఇదిలా ఉండగా ఎక్స్‌పోజింగ్ చేస్తూ బాండ్ గర్ల్‌గా ముద్రపడడం తనకిష్టం లేదంటోంది అందాలతార ప్రియాంకా చోప్రా. ముద్దు సీన్లు, అసభ్యతగా అంతగా అవకాశం లేని చిన్న చిన్న బెడ్‌సీన్లలో నటించడానికి తానేమీ వ్యతిరేకం కాదంటోంది. నగ్న, అర్ధనగ్న సన్నివేశాలకు తాను దూరంగా ఉంటానని, తన నిర్ణయం వల్ల సినిమా ఛాన్స్‌లు తగ్గినా పట్టించుకోనంటోంది ప్రియాంకా.**



రామ్మోహన్ బావ చేస్తున్న పీయస్‌యూని ప్రైవేటైజ్ చేసారు. యాభై దాటిన వాళ్ళందర్నీ రిటైర్ చెయ్యబోతున్నట్టు పేపర్లో వచ్చింది. రిటైరవ్వబోతున్నవారిలో ఆయన కూడా వున్నాడు. ఆరోజుని తనంతటతనే ఫోన్ చేసి మాట్లాడాడాయన.

''నేను చదువుకున్న మెకాలే విద్యావిధానం నన్నొక క్లర్క్‌గా మాత్రమే మలచగలిగింది. ఆపైన నేను పైకెదగాలంటే నాలుగు ఫేక్టర్స్ దోహదం చెయ్యాల్సి వుంది. ఆసక్తి, ప్రోత్సాహం, అవకాశం, డబ్బు. ఈ నాలుగింట్లో ఏ ఒక్కటి లేకపోయినా మనిషి అభివృద్ధి కుంటుపడుతుంది. అందుకే నేనలాగే వుండిపోయాను. ఆపైన చుట్టూ వున్న వ్యవస్థలో మార్పులు, కేపబులిటీ వున్నా లేకపోయినా పైకెదగాలనుకోవటం, దాని రిజల్ట్ పదేళ్ళకీ యిరవయ్యేళ్ళకీ ఒక్కొక్క ప్రమోషన్. పెద్దగా వర్క్‌రానివాళ్ళూ, జాబ్‌పట్ల కమిట్‌మెంటు లేనివాళ్ళూ బాస్‌లయారు. వాళ్ళ అవసరాలు వాళ్ళు చూసుకున్నారు. అదలా వుండగా అవకాశం కలిసిరాక ఏదో ఒకటని క్లరికల్ జాబ్స్‌లో చేరిపోయి, వున్నంతలో ఎదగాలనే తపనగల నాలాంటివాళ్ళు డిపార్ట్‌మెంటల్

టెస్టుల్లేక ప్రమోషనల్ ఎవెన్యూస్ దెబ్బతిని ఎటూ కాకుండా అయ్యారు. చదువుకుని వుద్యోగం చెయ్యడం ఒక్కటే మనిషికి మనుగడ అనే గందర గోళంలో వుండడం చేత ఏర్పడిన సమస్య యిదంతా. ఉద్యోగం భుక్తినివ్వటనే కాక అంతర్గ తంగా వున్న టేలెంట్స్‌ని బైటికి తీసి, వుపయోగిం చుకోవాలి. అటువంటి క్రియేటివిటీకి అస్కారం గల జాబ్స్ మనకి దాదాపుగా లేవనే చెప్పుకోవాలి.''

''మరిప్పుడేం చేద్దామనుకుంటున్నావు బావా?'' ఆందోళనగా అడిగాడు రామ్మోహన్.

''ఏడు లక్షలొస్తుందనుకుంటాను. కానీ దాంతో ఏమౌతుంది? ఇద్దరాడపిల్లల పెళ్ళిళ్ళు చెయ్యాలి. వాళ్ళ చదువులు, యిల్లు గడవాలి. మా ముందు జీవితం వెళ్ళాలి. తలుచుకుంటే అంతా అగమ్యగో చరంగా వుంది. ఎవరో ఒకరి దగ్గర లక్షలుంటే దానికో విలు

## పరిపూర్ణత్వం

**పెళ్లితో జీవితానికి పరిపూర్ణత్వం వస్తుందని భావిస్తారంతా. ఇక సినీతారలైతే ఇక చెప్పనక్కర్లేదు. 'అప్పుడే పెళ్ళా? నాకు అప్పుడే పెళ్లి చేసుకోవాలని లేదు' అంటూ చిన్న సైజ్ లెక్చర్లు ఇస్తారు. పెళ్లి చేసుకుంటే తమ కెరీర్‌కి భంగం కలుగుతుందని భావించేవారికి సోనాలీ జీవితం ఒక కొత్త పాఠాన్ని నేర్పుతుంది. పెళ్ళయ్యాక కూడా తానెంతో హేపీగా ఉన్నానంటోంది సోనాలీ.**

వుంటుంది. ఈరోజుని అందరి దగ్గరా లక్షలున్నాయి. వాటితో ఏమొస్తుంది? నేనె క్కడికి కొట్టుకుపోతానో తెలీడం లేదు''

''ఇప్పుడేం చేద్దామని?''

''మా వూరెళ్ళిపోతాను. రెండెకరాలు పొల ముందిగా, ఇంకొంత కౌలుకి తీసుకుని చేస్తాను. ఈ సిటీలో బజార్లో నిలబడ్డే డబ్బు అవసరంగానీ అక్కడంతగా వుండకపోవచ్చు''

''వ్యవసాయం..ఈ వయసులోనా?''

''చిన్నప్పుడు అరకపట్టినవాడినేగా, ఆ అను భవం యిప్పుడిలా వుపయోగపడుతుంది, మరో ఆల్టర్నేటివ్ లేదు.''

కొద్దిసేపు యిద్దరిమధ్యా నిశ్శబ్దం చోటుచేసు కుంది. ఎస్టీడీలో మాట్లాడుకుంటున్నామన్న స్పృహ కూడా లేకుండా అలాగే వుండిపోయారు. మైక్రోసాఫ్ట్ సంస్థ విడిపోవటం. ఐటీ వేల్యూ తగ్గటం..నాస్‌డాక్ కుప్పకూలటం...ఎన్రాన్ లాంటి కంపెనీలు మూతపడటం...సెప్టెంబరు పదకొండునాటి డబ్ల్యూటీసీ మీదదాడులు-అమె రికానుంచీ ఐటీ ప్రొఫెషనల్స్ తిరిగిరా వటం..అన్నీ మదిలో కదిలాయి రామ్మోహన్‌కి.

''వ్యవస్థలో మార్పులొస్తున్నాయి బావా! ఈ మార్పులన్నీ చీకట్లో పూసిన పూలు. వెలుతురొచ్చేదాకా వుండవు. రాలిపోతాయి. తాత్కాలికమై నవి. శతాబ్దాల పరాయిపాలన అనే చీకట్లోంచీ వెలు తుర్లోకి అడుగుపెట్టే సంధి దశలో వున్నాము. వెలు తురొచ్చేదాకా వెతుకులాట తప్పదు'' గుండెల్లో ఏదో భయం లీలగా కదుల్తుంటే అన్నాడు.

''రామ్మోహన్, వొడ్డుని వున్నవాడివి, నీ గొంతులో విచారం వుందేమిటి?'' అతని బావ దాన్ని గుర్తించి ఆశ్చర్యంగా అడిగాడు.

''వడ్డుని వున్నా వరద భయం ఎక్కడికి పోతుంది? ఈ వినిమయ సంస్కృతి ఎప్పుడు నన్ను ముంచెత్తుతుందోనని భయంగా వుంది. ప్రపంచంలో నేను, నువ్వు అనే యిద్దరు వ్యక్తులు న్నప్పుడే నీకు లేనిదీ నాకున్నదీ అర్థమయేది. దుర దృష్టవశాత్తూ యిప్పుడు మనం నిర్మించుకుం టున్న వ్యక్తిగత ప్రపంచంలోకి 'నువ్వు' అనే వ్యక్తికి ప్రవేశం వుండ ట్లేదు. అందుకే ఎంతున్నా ఏమీ లేనట్టే వుంటోంది.''

''నువ్వు మరీ సినిగ్గా ఆలోచి స్తున్నావేమోరా!''

''లేదు బావా! భార్యాభర్తల మధ్య కూడా దూరాన్ని నిర్దేశి



స్తున్న ఈ వంటరితనం, కృత్రిమ లేమీ నన్ను చాలా బాధపెడ్తున్నాయి'' అని, ''వుంటాను బావా!'' అంటూ ఫోన్ పెట్టేసి తల తిప్పేసరికి గుమ్మంలో నిలబడి వుంది హిమజ. ఆమె కళ్ళు నిండా నీళ్ళు.

''మీరింతగా బాధపడుతున్నారని నేనెప్పుడూ అనుకోలేదు. పైసాపైసా లెక్కచూసుకుంటూ గడిపి, ఒక్కసారి యింత డబ్బులోకి వచ్చిపడేసరికి కళ్ళు మిరుమిట్లు గొలిపినట్లైంది'' అంది.

నిజమే! ఆమె కూడా తనకేం కావాలో తెలీక చీకట్లో వెతుకులాడుతునే వుంది. ఆ వెతుకులాడే ప్రక్రియలోనే ఇద్దరూ దూరం జరిగి మళ్ళీ దగ్గర య్యారు. రామ్మోహన్‌కి గుండెలమీంచీ పెద్ద బరు వేదో దిగిపోయినట్లైంది.

★ ★ ★

ఆరోజు రామ్మోహన్‌కి పోస్టులో పెద్ద వుత్తరం వచ్చింది. అది శీను దగ్గర్నుంచీ.

కుశల సమాచారాలు, కృతజ్ఞతా నివేదనలూ అయ్యాక అతను ప్రకటించిన భావాలు తొలివె లుగు కిరణాల్లా అనిపించాయి.

''నాన్న తన జాబ్ పోతోందని బాధపడ్తున్నాడు. కానీ వ్యక్తిగా ఎదగటానికి యిదొక అవకాశమని గుర్తించడం లేదు. నిర్మొహమాటంగా మాట్లాడు కుంటే మామయ్యా, ఈ దేశం బరువుమోసేదీ, దాన్ని అభ్యుదయపథంలోకి నడిపించేదీ ఎవరో కొద్దిమంది మేధావులు. నిర్మాణాత్మక నిర్ణ యాలు తీసుకునేదీ వాళ్ళే. వాళ్ళకోసం కొన్ని లక్షల మంది గుమాస్తాలు. తమ మేధస్సు నాలుగు గోడల మధ్య, ఆఫీసు టేబుళ్ళ ముందు, ఫైళ్ళ గుట్టలకింద సమాధైపోయి వున్నారు. వృత్తికీ ప్రవృత్తికీ పొంతనలేని మూస జీవితం.

మీరు కంప్యూటరీకరణ అంటున్నారుగానీ అది మానవీకరణ కాదూ? ఈ మూసబొమ్మ లందరికీ విముక్తి దొరుకుతుంది. వాళ్ళు చేసే పని కంప్యూటర్లు చేస్తాయి.

పదిమందికి బదులుగా ఒక కంప్యూటరు. వందల కంప్యూటర్లని అనుసంధానించుకుని కొందరు ప్రొఫెషనల్స్. ఈ విముక్తి పొందినవా రంతా తమ ప్రవృత్తిననుసరించి ఎథ్లెట్స్‌గా, క్రియే టివ్ పర్సన్స్‌గా, చైతన్యవంతులుగా.

మా నాన్న మనసారా నవ్వి ఎన్నేళ్ళైందో తెలుసా? ఆయన నవ్వులో ఎప్పుడూ ఏదో వెల్తి.

ఇప్పుడింక సమాజం మానవీకరణ వైపు దూసుకెళ్తోందిగా. అప్పుడెంత లైవ్లీగా వుంటుందో! ఓహ్! ఈ ఆలోచనే అద్భుతంగా వుంది. నాకింత హెల్ప్ చేస్తున్నందుకు థాంక్యూ మావయ్యా!'' రామ్మోహన్ గుండెల్నిండా ఆనందం నిండింది. అతనికిప్పుడు ప్రపంచం కొత్తమొహంతో కనిపిస్తోంది. ☆